పెళ్ళయిన అయిదున్నర సంవత్స రాల దాకా రాజమ్మకు పిల్లలు పుట్టలేదు. పెళ్ళయిన కొత్తలో ఆమెకు ఆ లోటు తెలియలేదు. కాని వివాహ జీవితం పాత బడుతున్నకొద్దీ ఆమె పిల్లల కోసం కలవ రించసాగింది వరదలోని నదిలా పొంగి పొరలుతున్న మమతని అరికట్టడం రాజ మ్మకు చాలా కష్టమయింది. తనలోని ప్రీతి, వాత్సల్యాలను ఆమె తన హృద యంలో బంధించి వేసింది—కుసుమ పుట్టాక ఆమెలో దాగివున్న ప్రీతి,మమత గట్లు తెంచుకుని ప్రవహించాయి. కుసుమ తల్లి నిస్వార్థ ప్రేమలో మునిగి పోయింది.

తన ముద్దుల కోడలు గొడ్రాలుగా మిగిలిపోకుండా ఓ బిడ్డతల్లి అయితే చాలని కలవరిస్తున్న లక్ష్మమ్మ గారికి, కుసుమ పుట్టుకతో వృద్ధాప్యం నాలుగడు గులు వెనక్కి వేసినట్టుగా తోచింది.... ఆమె కుసుమని ఒక్క క్షణం కూడా ఏడవనిచ్చేవారు కాదు. పసిపాప ఏడుపు వినిపిస్తే చాలు, "రాజూ, పాప నెందు కమ్మా ఏడిపిస్తున్నావు? ఏడిపించకే" అని కంగారు పడేవారు. ఆమె బాధచూసి రాజమ్మకి ఒక్కోమారు కోపం వచ్చేది కూడా.

"అవునండి, నేనే దాన్ని గిల్లి, కొట్టి ఏడిపిస్తున్నాను. అది ఏడిస్తే నాకు చాలా సంతోషం" అని విసుక్కునేది రాజమ్మ. లక్ష్మమ్మనవ్వి. అలాకోపగించకుతల్లీ కుసుమ మన ఇంటి మహాలక్షి. అది ఏడిస్తే నేను భరించలేను" అనేవారు.

"చిన్నపిల్లలు ఏడవకుండావుంటారా? మీ లక్ష్మిని మీరే చూసుకోండి" అని రాజమ్మ ఆమెచేతికిచ్చేసేది. లక్ష్మమ్మ తన చేతిలోని పనిని పక్కకు నెట్టేసి, పాపని ఆడించేవారు. కుసుమతో ఆడు కుంటూండే ఆమె తన ముసలితనాన్ని మర్చిపోయేవారు.

జగన్నాథం ఎన్నడూ రాత్రి తొమ్మిది గంటలకుముందు కొట్టుకట్టేసేవాడుకాదు. కాని కుసుమ పుట్టాక, కొట్లో కూర్చున్నా అతని మనస్సంతా ఇంటిపైపేవుండేది. ఎంతసేపూ కూతురు ఇప్పుడు ఏంచేస్తూ ఉంటుందో అన్న ఆలోచనే అతనికి.

మాటలురాని, మెరిసే కళ్ళ కుసుమ తల్లీ, తండ్రి. మామ్మల ముద్దులబొమ్మ అయింది. బోర్లపడకుండా, పాకకుండా కుసుమ నడక నేర్చుకుంది. నడక నేర్చు కునేవరకుకుసుమ పెద్ద వాళ్ళచంకదిగలేదు. నడక సరిగ్గా రాని కుసుమ ఎక్కడయినా పడి దెబ్బతగిలించుకుంటే లక్షమ్మ చాలా హడావిడి చేసేసేవారు. ఏ మాత్రం దెబ్బ తగిలి రక్తం వచ్చినా, లక్షమ్మ పాపని డాక్టరు దగ్గరకు తీసుకుని వెళ్ళి మందు వేయించుకుని రమ్మని కొడుకుని పంపే వారు. వెళ్ళినవాళ్ళు రావటం కాస్త ఆలస్య మైతే డాక్టరు ఆపరేషను చెయ్యాలన్నా రేమోనని కంగారు పడేవారు. నడిచే పిల్లలు దెబ్బలు తగిలించుకోవటం సహ జమేనంటే వినిపించుకునేవారు కాదామె.

కుసుమ మొదటి పుట్టినరోజుని చాలా ఘనంగానే చేశారు. వారికి శ్రీ కృష్ణ జన్మాష్టమి,శ్రీరామనవమి కన్నా ముఖ్య మయిన రోజుగా అనిపించింది. కుసుమ పుట్టినరోజుకు ఓ గొలుసు చేయించాలని లక్ష్మమ్మ పట్టుబట్టారు. డబ్బు లేదని

జగన్నాథం మొదట్లో సందేహించినా, తల్లి మాటను కాదనలేక తల్లి ఉంగరాలను చెరిపించి, మరికొంత బంగారం వేసి గొలుసు చేయించాడు. ఆమె చేతనే గొలుసు పాపకువేయించి సంతోషించారు భార్యాభర్తలు.

అదే రకంగానే పెద్దవాళ్ళ గారాల పట్టిగా మూడేళ్ళ పాప అయింది కుసుమ అతిగారంవల్ల చాలా మొండితనం నేర్చుకుంది. లక్షమ్మ కుసుమను భుజంమీద నుండి దింపేదికాదు. కుసుమ మాటకు ఎదురుచెప్పి దాని కన్నీరు చూసేధైర్యం ఆ ఇంట్లో ఎవరికీలేదు. తన మొండితనం, కన్నీళ్ళతోటి ఎవరినయినా లొంగతీయగల నన్న నమ్మకం ఆ చిన్ని హృదయంలో చోటు చేసుకుంది.

కుసుమ అల్లరితో లక్ష్మమ్మ రోజుకు రెండు మార్లయినా మడి కట్టుకోవాల్సి వచ్చేది. ఓరోజు మధ్యాహ్నం పన్నెండింటికి అత్తాకోడళ్ళు భోజనానికి కూర్చున్నారు. ఆమె ఇంకా ఓ ముద్ద నోట్లో పెట్టుకుంటూ ఉండగానే కుసుమ 'మామ్మ' అంటూ వచ్చి ఆమె వీపు మీద పడింది, అప్పటికే నాలుగుమార్లు ఆమె చన్నీళ్ళ స్నానం చేయాల్సి వచ్చిందని బాధపడుతున్న రాజమ్మకి దానితో చాలా కోపం వచ్చింది. ఆకోపంలో లేచివచ్చి కుసుమ వీపుమీద ఓ దెబ్బవేసింది,


కుసుమ రుచి చూసిన మొట్టమొదటి దెబ్బ అది. దెబ్బ బాధకన్నా తనకు అవమానం జరిగిందన్న బాధే ఎక్కువయింది కుసుమకు. పెద్దగా గొంతెత్తి ఏడుస్తున్న కుసుమను చూడగానే రాజమ్మ కోపమంతా దిగిపోయింది. కూతుర్ని దగ్గరకు తీసుకుని "బంగారు, ఏడవకమ్మా. నాది తప్పేనమ్మా" అని ముద్దుచేసి, చాక్లెట్లు బిస్కట్లు లంచంపెట్టి కుసుమ ఏడుపుని ఆపించింది

లక్షమ్మగారు కూడా "చిన్న పిల్లలు అల్లరి చేయకపోతే మనం చేస్తామా?" అని కుసుమ పరంగానే మాట్లాడారు.

కుసుమ అల్లరికి కళ్ళెం వేయటానికి స్కూలు పనికివస్తుందేమో అన్న ఆలోచన వచ్చింది జగన్నాథానికి. కుసుమను బడికి పంపటానికి వారం ముందు నుండి హడావిడిపడ్డారు ఇంట్లో వారందరూ. పలక, బలపాలతోటి రెండు సిల్కు గౌన్లుగూడాకొనుక్కొచ్చాడుజగన్నాథం. తల్లి కుసుమకోసం రంగు రంగుల రిబ్బన్లు కొన్నది. మామ్మ పూజకోసం దాచిన చిల్లరంతా మనుమరాలి బిళ్ళలు, చాక్లెట్లమీదేఖర్చయింది.

కుసుమ స్కూలుకు బయలుదేరిన రోజున ఇంట్లో పెద్దగా పండుగచేసుకున్నారు. కొత్త బట్టలు తొడుక్కుని చేతిలో పలకా,పుస్తకంతో బడికిబయలుదేరిన మనుమరాలు చదువుల సరస్వతి అవుతుందని సంబరపడ్డారు లక్షమ్మ.

కుసుమ బడికి వెళ్ళాక ఆమెకు పొద్దుపోలేదు. 'రాజూ' కుసుమ లేకుండా మనం ఇద్దరమే ఎలా ఉండటం? ఏం తోస్తుంది, మనకు? అని వాపోయారు. కుసుమ బడినుండి ఎప్పుడు వస్తుందా అని మునిగాళ్ళ మీద నిలబడి ఎదురు చూశారందరూ. కుసుమ ఇంటికి రాగానే 'నేనిక స్కూలుకు వెళ్ళను' అని రాగం తీసింది. ఏందుకని – అడిగితే 'టీచర్




తిట్టారు నన్ను' అంది ముద్దు ముద్దుగా ఎన్నడూ ఒక్క తిట్టుగాని, దెబ్బగాని తినకుండా పెరుగుతున్న మనవ రాల్ని బళ్ళో టీచరు ఎందుకు తిట్టాలని మంది పడ్డారు లక్షమ్మ. మండి పడుతున్న అత్తగార్ని వారించి రాజమ్మ అడిగారు 'ఏమని తిట్టారమ్మ. కుసుమ్మా?

"మరేం, మాట్లాడ కూడదమ్మా పాపా." అన్నారమ్మా. నేనిక ఆ బడికి వెళ్ళనే వెళ్ళను" అంది ఎంతో అవ మానం జరిగినదానిలాగా,

"ఛ, అలా క్లాసులో మాట్లాడకూడ దమ్మా" అని మందలించింది రాజమ్మ. మళ్ళీ కుసుమ స్కూలుకు వెళ్ళటానికి ఎన్నో ముద్దుమాటలు, రిబ్బన్లు, బిళ్ళలు ఖర్చయ్యాయి.

కాని కుసుమను ప్రతీరోజూ స్కూలుకు వెళ్ళేలా చెయ్యటం ఎవరి వల్లా కాలేదు. ఇష్టమయితే తనకు తానై వెళ్ళేది. ఇష్టంలేని రోజున ఎవరెన్ని చెప్పినా వెళ్ళేదికాదు. రెండు దెబ్బల మాట అట్లావుంచి గట్టిగా తిట్టడానికికూడా భయపడేవారు ఆ ఇంట్లో అందరూ.

కుసుమకు ఆయిదేళ్ళు నిండాక ఓ రోజు లక్ష్మమ్మగారు జ్వరంతో మంచం పట్టారు. రోజూ మామ్మ తినిపిస్తేనే భోజనంచేసే అలవాటున్న కుసుమని పట్టటం కష్టమయింది జగన్నాథం, రాజమ్మలకు.

"మామ్మ తినిపిస్తేనే తింటా"నని మొండిపట్టు పట్టింది కుసుమ. మనవరాలు మాడటంచూసి ఓర్వలేని లక్షమ్మ, మంచందగ్గరికే కంచం తెప్పించి కుసుమకు అన్నం తినిపించారు.

ఆ జ్వరంతో అలాగే కొద్దిరోజులు తీసుకొని కన్నుమూశారు లక్షమ్మగారు. ఆమె పెద్ద వయస్సులోనే పోయినా,ఆమె మరణం జగన్నాథాన్ని కుంగదీసింది.

చిన్నప్పుడే తండ్రిని పోగొట్టుకున్న జగన్నాథం, సరస్వతులకు తండ్రిలేని లోటు కనబడ నీయకుండా తల్లీ తండ్రీ తామే అయి పెంచారు ఆమె. అలాంటి తల్లి ఇక తనకు లేదన్న సత్యం అతన్ని చాలా బాధ పెట్టింది

కాని 'మామ్మేది ? ఎప్పుడొస్తుంది ? ఎక్కడికి వెళ్ళింది' అని వేధించే కూతుర్ని మరిపించటం ఆ భార్యాభర్తలకు చాలా కష్టమయింది. చావుకు అర్థం తెలియని చిన్నిపాప 'మామ్మా' అంటూ ఏడిస్తే, కన్నీరు కార్చటం తప్ప మరేం చెయ్యలేక పోయేవారు.

లక్షమ్మగారు చనిపోయాక రాజమ్మ కూతుర్ని మరింత గారం చేసింది. 'ఆమే ఉంటే- ఇంకెంత గారం చేసేవారో' అని మాటి మాటికీ తల్చుకుని, మామ్మలేని లోటు కనబడకుండా పెంచాలన్న కోరికతో, కూతుర్ని ఇంకెంతో నెత్తికెక్కించుకున్నారు.

కాలం గడిచినకొద్ది మామ్మను మర్చిపోయింది కుసుమ. మొదటిలాగా తరచూ మొండికేసి బడిమానేసేది కాదు కుసుమ. కాని ఎప్పుడయినా తిక్కరేగితే మాత్రం ఎవరి మాటకూ లొంగేది కాదు. ఓరోజు అలా బడి ఎగ్గొట్టినప్పుడు జగన్నాథం గట్టిగా కోప్పడ్డాడు "ఆరేళ్లు నిండుతున్నా ఇంకా బడికి వెళ్ళనంటే ఎలా ? కుసుమ వయస్సు లోని పిల్లలు ఎంతసరదాగా వెడుతుంటారు ?"

కుసుమ అక్కడే కూర్చుని ఏదో బొమ్మల పుస్తకం చూసుకుంటోంది. బడికి వెళ్ళనని మొండికేసిన కుసుమ తల కూడా దువ్వించుకోలేదు. ఒత్తుగా వున్న నొక్కులజుత్తు మొహంమీదపడుతూంటే దాన్ని ఓ చేతో సవరిస్తూ తండ్రివేపు ఓరగా చూసింది.తండ్రికి నిజంగా కోపం వచ్చిందా, సరదాగా కోప్పడుతున్నారా అని గమనించింది. నిజంగా కోపం వచ్చింది అని తెలుసుకుని, తండ్రి కోపాన్ని ఎదిరించటానికి సిద్ధపడింది. రాజమ్మ కూతుర్ని వెనకేసుకుని వచ్చి "చిన్నపిల్ల. ఇప్పుడో రెండురోజులిలా చేస్తుంది. చదువులో ఆసక్తి పెరిగితే చెప్పించుకోకుండానే తనే వెడుతుంది" అన్నారు.

"నాకేం నమ్మకంలేదు. ఇక మీదట బడికి వెళ్ళకపోతే అన్నం పెట్టకు"

"మానేయండి. నేను సీతమ్మగారింట్లో తింటాను" అంది కుసుమ నెమ్మదిగా తలెత్తి.

"రోజురోజుకీ పాడయిపోతున్నావు నువ్వు" అంటూ జగన్నాథం లేచి వచ్చి ఒక్క దెబ్బ వేశాడు.

దెబ్బ పడకుండానే కుసుమ దొర్లి దొర్లి ఏడిచింది ఇంటి కప్పు ఎగిరిపోతుందేమోనన్నంత గట్టిగా ఏడ్చింది. కూతురి దుఃఖంచూసి భరించలేకపోయారు రాజమ్మ. చేతిలో పని పారేసి వచ్చి కూతుర్ని ఎత్తుకుని ఓదార్చారు.

ఏడుపు నిలిపేసిన కుసుమ తన ఇంగ్లీషు పుస్తకంలోని బొమ్మల్ని చూడసాగింది. రాజమ్మగారు పక్కనే కూర్చుని కూతురి తల దువ్వుతూ.

"ఈమారు పుట్టిన రోజుకి నీకేం కావాలమ్మా?" అనడిగారు.

"నాకేమో.... మరేమో..." అంటూ పుస్తకంలో చూస్తున్న కుసుమను అక్క

కున్నాయి. కొడుకు పట్టణంలో యెవరినైనా వివాహం చేసుకు రాలేదు గదా అను కుంది ఆమె.

కొడుకు వెంట గదిలోకి వచ్చిన శ్యామలని ఒక్కచూపులో ఆపాదమస్తకం పరీక్షించింది. రంగారావు "మా అమ్మగారు" అనగానే చాలా వినయంగా నమస్కరించింది: "ఈ అమ్మాయి.... ఈ అమ్మాయి ఎవరు?" జమీందారిణీ ఆత్రుత అణచుకోలేక అడిగింది.

"ఈమె పేరు శ్యామల. అమ్మా! మీకోసమే యీ అమ్మాయిని తీసుకొచ్చాను మీకు కావల్సినవి చూడడంకోసం...." ఆయన మాట పూర్తికాలేదు.

"ఇంట్లో దాసదాసీలు చాలరనా...." ఆవిడ మధ్యలోనే విరక్తిగా అంది. శ్యామల ఆ మాటకి చిన్నపుచ్చుకుంది. రంగారావు కలవరపడుతూ శ్యామల వంక చూశాడు

"అమ్మా! ఈ అమ్మాయిని దాసిపనికి తేలేదు. ఇంట్లో యెవరూ లేరని నౌకర్ల అజమాయిషీ కోసం - మీ పనులు చూసి, మీకు చదివి విన్పించడానికి కాల క్షేపంగా ఉంటుందని-ముఖ్యంగా ఇంట్లో అన్నీ చూడడం కోసం...." గంభీరంగా అన్నారు.

"హూ....యింటికి రావల్సింది యిల్లాలు. ఎంత మందిని తెచ్చినా యిల్లాలు సాటిరాదు. కానీ నీ యిష్టం. వున్నవారితో పాటు ఈ అమ్మాయి ఒక్కర్తి -' ముసలావిడ విముఖంగా అంది. 'అదిసరే - అసలీ అమ్మాయి ఎవరు. నీవెలా తీసుకొచ్చావు?' అనుమానంగా చూసింది ఆమె.

అసలావిడ కొడుకు ఆమెని తీసుకొచ్చి నీ కోడలంటాడు అని భయపడింది. గాభరా పడింది. ఎవరో అనామికని గృహిణిగా, అందులో జమీందారిణిగా తీసుకు రావడం ఆవిడకి యిష్టంలేదు, ఆవిడ ఎంతైనా ఒకప్పుడు జమీందారిణీ. ఆవిడలో రాజరికపు రక్తం నరనరంలోనూ వుంది. పాత ఆచారాలను, అలావాట్లను వదులుకోలేని ఛాందసురాలు, అలాంటి ఆవిడ కొడుకు ఎంత రెండో పెళ్ళి అయినా తమ హోదాకు సరిపడని కన్యని వివాహం ఆడడానికి ఆమోదించదు. 'కోడలు' అన నందుకు సంతోషించింది కాని, పనికోసం అయితే ప్రత్యేకం ఎక్కడినించో ఆ అమ్మాయిని కారెక్కించుకొని మరీ తీసుకురావడం ఏమిటో అర్థం కాలేదు. ఆ వ్యవహారం నచ్చలేదు, తల్లి! మొహంలో అప్రసన్నత కనిపెట్టి రంగారావు శ్యామల

డున్న ఓ బొమ్మ ఆకర్షించింది.

'CAT' అన్న అక్షరాల కింద చిన్ని పిల్లిపిల్ల బొమ్మ ఉంది. మెరుస్తున్న కళ్ళు. తెల్లటిరంగు, మెత్తటి మెడకు కట్టిన పచ్చటి రిబ్బన్లు కుసుమ దృష్టిని ఆకట్టుకున్నాయి.

చాలా రోజులుగా కుసుమకు ఓ పిల్లిపిల్లను పెంచుకోవాలన్న ఆశ ఉంది. ఇంట్లో ఒక్కగానొక్క బిడ్డగా పెరిగిన కుసుమకు స్నేహితులే లేరు. తల్లిదండ్రులెంతగారం చేసినా తనతో ఆటలాడే వారుకాదు. బడిలో తన యీడు పిల్లలెంతమంది ఉన్నా వారితో కలిసిపోయేది కాదు. వాళ్ళు ఆఅమ్మాయితో స్నేహంగా ఉండేవారుకాదు. ఇంట్లో తలిదండ్రుల మీద చలాయించిన అధికారాన్ని బడిలో పిల్లలమీద కూడా చూపాలని ప్రయత్నించింది కుసుమ. కాని తమతోటి పిల్లమాట వినటమంటే ఆ పిల్లను తమ లీడర్‌గా చేయటం, తమ అభిమానానికి దెబ్బ అనిపించిన పిల్లలు కుసుమను దూరంగా ఉంచేవారు. ఆమె మాటను తామెందుకు వినాలి అన్న భావనతో, కుసుమని ఓ మూలకు తోసేసేవారు. ఇంట్లో తన మాటకు ఎదురు అన్నదే ఎరగని కుసుమ బళ్ళో ఏకాకి అయింది. తన మాట విని, తన వెనకాలే తిరిగే ఒకరు కావాలి – అనిపించింది.

తదేకంగా పిల్లిపిల్లల బొమ్మ ల్నే చూస్తున్న కుసుమకు అనిపించింది, ఓ పిల్లిపిల్ల తనదే ఉంటే, తను చెప్పినట్టు వింటుంది కదూ!

వెంటనే,

"అమ్మా నాకో పిల్లిపిల్ల కావాలమ్మా" అంది.

అది అపశకునంలా అనిపించింది రాజమ్మకు. "ఛీ! పిల్లి ఎందుకమ్మా నీకు? అది పాలు, పెరుగు అంతా తినేసి నీకేమీ లేకుండా చేస్తుంది" అన్నారు.

"ఉహుం....నాకు పిల్లిపిల్లే కావాలి. పాలు తాగేసినా సరే" ఇలాంటి పిల్లిపిల్లే కావాలి" అంటూ పుస్తకంలోని బొమ్మను చూబెట్టింది. కూతుర్ని మరిపించాలని ఎంత ప్రయత్నించినా సాధ్య పడలేదు.

ఒక్కగానొక్క కూతురి కోరిక తీర్చాలని జగన్నాథం తెల్ల పిల్లిపిల్లకోసం గాలించాడు. ఓ నల్ల పిల్లిపిల్ల దొరికింది. దాన్నే తీసుకునివచ్చికూతురికి చూపాడు. కుసుమ ఎంతో సంబరంతో పిల్లిపిల్ల నెత్తుకుంది.

"అమ్మా, చూడమ్మా ఎంత బాగుందోనూ" అంటూ తల్లిదగ్గర కొచ్చింది. రాజమ్మ దృష్టి అంతా పిల్లిపిల్ల నెత్తుకున్న కూతురిమీదేఉంది. ఆనందంతో పెద్దవైన కళ్ళు, ఏవిధమయిన కష్టాన్ని ఎరుగని మొహం, మృదువైన శరీరం – అందమయిన బొమ్మలా వుంది ఆమె కళ్ళకు కుసుమ.

కుసుమ ఏడో సంవత్సరం పుట్టిన రోజుని చాలా సంబరంగానే జరుపుకున్నారు రాజమ్మ. ఆ రోజు కొంచెం వళ్ళు వెచ్చగావున్నా లెక్కపెట్టకుండా చేయాల్సినవన్నీపూర్తిగాచేశారు.జ్వరంతో కళ్ళుమండుతున్నాపట్టించుకోలేదు.అలాగే నవ్వుతూ తిరిగారు. రాత్రి కుసుమకు హారతి ఇచ్చాక పేరంటాళ్ళందరూ వెళ్ళిపోయారు. ఇకపైన కూర్చోలేక

పోయారు ఆమె. కుసుమ పీటమీదే కూర్చుని పిల్లిపిల్లతో ఆడుకుంటోంది. కుసుమ మెడలోని గొలుసు దీపం వెలుగులో మెరుస్తోంది. కాటుక పెట్టిన కళ్ళు మరింత విశాలంగా కనిపిస్తున్నాయి. బిళ్ళలను దాచిన బుగ్గలుకూడా బూరె బుగ్గల్లా ఉన్నాయి. కొత్త సిల్కులంగాలో చాలా ముద్దుగా ఉంది కుసుమ. 'పాలి' కుసుమ ఒళ్ళోనే పడుకుని నిద్రపోతోంది. అల్లరిపిల్ల కుసుమ దాని చెవి పట్టుకుని లాగి 'పాలీ, పాలీ' అని రాగంగా పాడుకుంటోంది.


జ్వరంతో మూతలు పడుతున్న కళ్ళను అతి ప్రయత్నం మీద తెరిచి కూతురిని కంటినిండా చూసుకుని, అలాగే నీరసంగా నడుస్తూ వెళ్ళి మంచంమీద పడ్డారు.

భార్యకు జ్వరం వచ్చిందని తెలియని జగన్నాథం, రాజమ్మ అలావచ్చి పడుకోగానే, 'రాజూ' అని పిల్చాడు. ఆమె జవాబు ఇవ్వక పోయేసరికి కంగారుపడి, తట్టి పిల్చాడు. రాజమ్మకు అప్పటికే స్పృహ లేదు. జగన్నాథం కూతుర్ని "కంగారు పడవద్దు. సీతమ్మగార్ని పంపుతాను. అమ్మకు వంట్లో బాగాలేదని" చెప్పి బయటికి వెళ్ళాడు.

కుసుమ కంగారుగా తల్లి దగ్గరకు పరిగెత్తుకొచ్చింది. "అమ్మా" అని పిల్చింది. తల్లి పలకకపోయేసరికి కుసుమకు భయం వేసింది. "అమ్మా, అమ్మా" అంటూ ఏడవసాగింది. సీతమ్మగారు రాగానే కుసుమను ఓదార్చి, బట్టలు మార్చి భోజనం పెట్టి నిద్రపుచ్చారు.

డాక్టరుగారు వచ్చి, పరీక్షించి "న్యుమోనియా చిహ్నం లున్నాయి" అని ఇంజక్షన్ యిచ్చి వెళ్లారు.

రాజమ్మకు తెలివి వచ్చేసరికి రాత్రి వంటిగంటయింది. మంచం పక్కనే కూర్చుని కునికిపాట్లు పడుతున్న భర్త



కనిపించాడు ముందు. నెమ్మదిగా అతని తల నిమిరింది ఆమె. జగన్నాధం కళ్ళు తెరచి, రాజమ్మ చేతిని పట్టుకొని 'రాజూ' అన్నాడు.

"ఇక పడుకోండి. రాత్రి నిద్రలేక పోతే రేపు కోర్టులో కూర్చోవటం ఎలా ?"

"నీ ఆరోగ్యం బాగుపడేదాకా నేను వెళ్ళను, సోమయ్యను కాస్త ఈనాలుగు రోజులూ చూసుకొమ్మని చెప్పాను."

"కుసుమ ఏది ?"

"నిద్రపోతోంది. నీకు తెలివి లేకుండా పడుకున్నప్పుడు ఏడ్చి గోల చేసింది." రాజమ్మ కంట్లో నీళ్ళు నిండుకున్నాయి.

"కుసుమను జాగ్రత్తగా చూసుకోండి. చాలా గారంగా పెరిగింది కనుక కాస్త మొండి కేస్తుంది. అయినా కొట్టకండి."

"నీ కూతుర్ని నువ్వే జాగ్రత్తగా చూసుకుందువుగానీలే."

"నాదేం శాశ్వతం ?" నాకు నేనిక బ్రతకనేమో అనిపిస్తోంది. నేను చనిపోతే మీరు మళ్ళీ పెళ్ళి చేసుకోండి. మీరింకా చిన్నవారు....

మరికొన్ని రోజుల వరకు రాజమ్మ ప్రాణం చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడింది. ఓ సంజవేళ ముద్దులకూతుర్నీ, ప్రియమైన భర్తనూ వదిలి రాజమ్మ కన్ను మూసింది.

సీతమ్మ "రాజమ్మ చాలా పుణ్యవంతురాలు. అందరికీ వస్తుందా పునిస్త్రీ చావు" అని ఏడ్చింది.

కుసుమ తల్లి శరీరం మీద పడి ఏడ్చింది.

"నాన్నా, అమ్మ ఏదీ? మాట్లాడదేం? అమ్మా... "

జగన్నాధం రాతిబొమ్మలా కూర్చుని భార్య దేహాన్నే చూడసాగాడు. కుసుమ అప్పుడేదిక్కులేని పిల్ల లా కనిపిస్తోంది. రెండు రోజులుగా చావుతో పోరాడుతున్న రాజమ్మను కాపాడుకునే ప్రయత్నంలో, ఎవ్వరూ కుసుమ గురించి పట్టించుకోలేదు. సీతమ్మగారు ఎప్పుడయినా వచ్చి ఏడుస్తున్న కుసుమను తమ ఇంటికి తీసుకువెళ్ళి నాలుగు ముద్దలు పెట్టి పంపేవారు. మురికిబట్టలు, చిక్కుపట్టి మొహమంతా కమ్ముకున్న జుత్తు, సరిగ్గా తిండీ, నిద్రాలేకుండా అలసిన మొహం, ఏడ్చీ ఏడ్చీ ఎర్రబడిన కళ్ళు – కుసుమ తల్లిలేని పిల్ల అ`, చాటుతున్నాయి.

అంత్యక్రియలకోసం వచ్చిన చుట్టాలతో నాలుగు రోజులు ఇల్లు చాలా హడావిడిగా ఉంది. అయినా ఏదో లోటు, శూన్యం ఆవరించింది, ఆ ఇంటిని.

పన్నెండేళ్ళు తమ జీవితాన్ని పంచుకున్న భార్యను అంత తొందరగా మర్చిపోలేకపోయారు జగన్నాధంగారు. ఆమె ఆయన సుఖదుఃఖాలనుపంచుకుని, ఆయన బాధపడుతున్నప్పుడు ఓదార్చి,ఆనందంగా వున్నప్పుడు తన చిరునవ్వుతో ఆ ఆనందాన్ని ఇమ్మడి చేశారు. ఈ రోజున ఆమె లేని వంటరి జీవితాన్ని యీ ద్చడం చాలా కష్టమయింది ఆయనకు. ఇంట్లో, బయటా భార్య జ్ఞాపకాలు వెన్నాడాయి ఆయన్ని. అందులోనూ కుసుమను చూస్తే ఆయన దుఃఖానికి అంతులేకపోయేది. అప్పుడప్పుడూ కూతురి ముఖంలో కనిపించే

అసహాయతా, బెదురూ ఆయన్ను కదిలించి వేసేవి. తల్లి లేని పిల్ల అని కుసుమను చాలా ప్రేమతో చూడసాగారు ఆయన.

రోజూ ఆయన లేచి, కుసుమ లేచే లోగా కాఫీ. టిఫిన్ తయారుచేసి కుసుమను లేపేవారు. కుసుమకు స్నానం చేయించి, ఓవల్టిన్ తాగించి, తామే వచ్చీరానట్టుగా వంకర టింకర జడలు అల్లి బడికి పంపేవారు. కుసుమ బడి నుండి రాగానే భోజనంపెట్టి తమ పక్కలోనే పడుకోబెట్టుకుని కథలు చెప్పేవారు. మధ్యాహ్నం కూతుర్ని బడికి పంపి రాత్రి వంట చేసేవారు. రాత్రిళ్ళు కుసుమ తన భోజనం అయ్యాక పాలికి పాలు తాగేది.

తల్లి పక్కనుండి కుసుమ తండ్రి పక్కలో చేరింది. కుసుమకు నిద్రవచ్చే వరకు జగన్నాధంగారు రాజకుమారుడు, రాక్షసుల కథలు చెప్పేవారు. ఎన్నోమార్లు రాజకుమారుడు రాక్షసుడిని చంపకముందే కుసుమ నిద్రపోయేది. నిద్రపోతున్న అమాయకమయిన మొహం జగన్నాధం గారికి తమ భార్యను గుర్తు తెచ్చేది. అలసిన దేహం, మనస్సులకు నిద్రలోనే కాస్త శాంతి లభించేది.

కుసుమకు అప్పుడప్పుడు తల్లి గుర్తుకు వచ్చేది. ఉన్నట్టుండి తల్లి ఎక్కడికి వెళ్ళింది. ఎందుకు వెళ్ళింది, అన్న జవాబులేని ప్రశ్నలు ఆ ఎదగని మనస్సుని చాలా బాధ పెట్టాయి. తల్లిప్రేమ లేక పోయినా తండ్రి ప్రేమాభిమానాలు ఆ లోటుని మర్చిపోయేలా చేసినాయి. అయినా ఏదో అవ్యవస్థ ఇంట్లో కనిపిస్తూనే ఉంది.

తల్లి ప్రేమామృత సాగరంలో స్వేచ్ఛగా విహరించిన కుసుమ స్థితి ఇప్పుడు అనంతసాగరం నుండి చిన్ని చెరువులో పడవేసిన చేపలా ఉంది.

తల్లి జ్ఞాపకాలు మరీ బాధించినప్పుడు కుసుమ 'అమ్మా' అంటూ ఏడుస్తూ కూర్చునేది. అలాంటప్పుడు జగన్నాధం గారికీ ఏడుపువచ్చేసేది. అల్లాగే సముదాయించేవారు ఆయన కూతుర్ని. ఒక్కోమారు ఎంత ఓదార్చినా ఊరుకునేదికాదు కుసుమ. అలాంటప్పుడే ఆయనకు చాలా కోపంవచ్చేది. కోపగిస్తే పరిస్థితి మరింత చెడుతుందని తెలిసిన ఆయన కోపాన్ని దిగమింగుకుని, కుసుమని ఎత్తుకుని వెళ్ళి సీతమ్మగారింట్లో దిగబెట్టి వచ్చేవారు.

సీతమ్మగారి పిల్లలతో ఆడుకుంటూ కుసుమ తన దుఃఖాన్ని మర్చిపోయేది. ఆటలయ్యాక 'అమ్మా' అంటూ ఇంటికొచ్చేది. తల్లి చేతిగాజులు.మట్టెలచప్పుడు కోసం ఎదురుచూసేది ఆమె మనసు. దానికి బదులు తండ్రి మోటుపాదాల చప్పుడు వినిపించగానే ఆమె ఉత్సాహమంతా చప్పగా చల్లారిపోయేది.

అందమయిన గులాబిపూల కోసం ఆశపడే పిల్ల కాగితంపూలతోనే సంతృప్తి పడేలాగానే, కుసుమ కూడా ఓ క్షణం మూగగా ఉండిపోయి, వెంటనే లేని ఉత్సాహన్ని తెచ్చుకుని "నాన్నా" అంటూ పరుగెత్తుకెళ్ళి ఆయన్ను పట్టేసుకునేది.

భార్య చనిపోయి నెల రోజులయినా జగన్నాధంగారు కొట్టువేపు తిరిగి చూడ లేదు. ఇక ఎవరికోసం సంపాదించాలి అన్న వైరాగ్యం మొదలయింది, ఆయ

నలో. కాని ........ కుసుమ చదువు కోవాలి. కుసుమ పెళ్ళి చేయాలి. మరి దీనికంతా డబ్బు కావద్దూ ? తమ కయితే రోజుకి రెండు పూటలా భోజనం అయితే చాలు. మరి కుసుమకు ఏమీ తక్కువ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమ మీద ఉందికదా !

కూతురికోసం జగన్నాథంగారు మళ్ళీ వ్యాపారం వేపుకు దృష్టి తిప్పాల్సి వచ్చింది. రోజూ కుసుమను స్కూలుకి పంపాక తాము కొట్టుమీదకు వెళ్ళేవారు. కుసుమ, పగలు భోజనం సీతమ్మగారింట్లో. వారి పిల్లలతో కలిసి చేసేది. సీతమ్మగారి కూతురు భాగ్యం, కుసుమ తోటిదే కావటంతో వాళ్ళింట్లో బాగా కాలక్షేపం అయ్యేది. 'తల్లిలేని పిల్ల' అని ఆమె కూడా చాలా ఆప్యాయంగా చూసుకునే వారు.

జగన్నాథంగారు పన్నెండింటికి ఇంటికి వచ్చి వంటా భోజనం కానిచ్చి, సీతమ్మగారింటి నుండి కుసుమను పిల్చుకొచ్చేవారు. మధ్యాహ్నం కూతురు బడికి వెళ్ళాక రాత్రి వంటచేసి మళ్ళీ కొట్టుకు వెళ్ళేవారు. ఆయన రాత్రి ఇంటికి వచ్చాక కుసుమ సీతమ్మగారింటి నుండి వచ్చేది.

ఇంటా బయటా పని ఒక్కరే చూసుకోవాల్సి రావటం జగన్నాథం గారికి కష్టంగానే ఉంది. అంతవరకూ డబ్బు సంపాదించటం తప్పమరేమీ తెలియని బ్రతుకు ఆయనది. తను చేతి రుచీ పచీ లేనివంట భోంచేయటానికి చాలా విసుగు వచ్చేది ఆయనకు. ఒక్కొక్కమారు వంటవాళ్ళను పెట్టుకుంటే బాగుండు ననిపించేది. కాని ఎవరినైనా ఎలా నమ్మటం ?

అలవాటు అయినకొద్దీ జగన్నాథంగారు రుచిగా వంట చేయటం నేర్చుకున్నారు. ఆయన మృదువయిన చేతులు మొరటు దేలాయి. కావలసినంత విశ్రాంతి లేక ఆయన శరీరం తొందర్లోనే ముసలి దయింది.

* * *

(సశేషం)


నూతన సంవత్సర శుభాకాంక్షలు !

వస్త్ర ప్రపంచంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది

# లవ్లీ షోరూమ్

బీసెంట్‌రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.

Phone: 76980

ప్రొప్రయిటర్సు : పి. మల్లిఖార్జునరావు, ఎ. మంగయ్య.

పెళ్ళికాబోయే యువతీ యువకులకు మా శుభాకాంక్షలు

యువతరం కోరుకునే క్రొత్త ఫ్యాషన్ వస్త్రాలు ఆధునిక డిజైన్లలో ఎన్నో వెరైటీలు లభిస్తాయి.

ఒకసారి దయచేయండి

# అంతర్వాణి



కూరగాయల సంచీ, కొండవీటి చాంతాడు లాంటి లిస్టూ చేతబట్టుకొని. చెప్పులు తగిలించుకొని మార్కెట్‌కి వెళ్ళబోతూన్న నన్ను వెనకనుంచి కంగారుగా కేకవేసింది మా ఆవిడ "ఏమండీ.." అంటూ.

ఆగి "ఏం?" అన్నాను.

"గొడుగు తీసుకెళ్ళరేం?"

"గొడుగా! ఇంకా సరిగ్గా పొద్దన్నా పొడవలేదు ఇప్పుడే గొడుగెందుకూ?" అన్నాను ఆశ్చర్యపడుతూ.

"పిచ్చి! ఎండనికాదు-వర్షం మొస్తుం దేమోనని" అన్నది మా ఆవిడ!

"పిచ్చి నీకు, లేకపోతె ఈ ఏప్రెల్ నెలలో వర్షం రావడమేమిటి? ఆకాశంలో ఎక్కడా మబ్బుతునక కూడాలేదు .."

"ఏమోబాబూ మీకు అన్నీ చెప్ప లేను. అయినా వయసు ముదురుతూన్న

కొద్దీ మీకు షోకు లెక్కువై పోతున్నాయి. బయటికెళ్తున్నారు కదా గొడుగు పట్టుకెళ్ళటం కూడ మోటు అనుకొంటే ఎలా?" అంటూ దీర్ఘం తీసింది.

"సరేలే. రాత్రి రెండో ఆట చూసొచ్చిన మత్తు ఇంకా వదలనట్టుంది నీకు" అంటూ బయటి కొచ్చేసాను.

ఇంకా బాగా పొద్దెక్కక పోవటం వల్ల చల్లగా ప్రాణానికి హాయిగా ఉంది. పుచ్చు కూరలు తెస్తే మా ఆవిడ లాంగ్ ప్లే రికార్డు వేసుంది. అందువల్ల వళ్ళు దగ్గర పెట్టుకొని మంచి మంచి కూరగాయలు ఏరి, గీసి గీసి బేరమాడి లిస్టులో ఉన్నవన్నీ కొనేసాను. తెచ్చిన డబ్బులో ఐదు పైసలు మిగిలాయి. సోడాకి మా ఆవిడ అంత కచ్చితంగా ఏలా లెక్కవేయ గలుగుతుందో నాకు అర్థంకాని విషయం. సంసారమంత బరువైన ఆ కూరగాయల సంచి చేతబట్టుకొని తలపైకెత్తి చూద్దును కదా ఆకాశమంతా మేఘాలతో నిండి పోయి ఉంది. నల్లని మేఘాలు ఒకదాన్నొకటి నెట్టుకొంటూ ఇంకా వచ్చి పడుతున్నాయి. ఇదేం ఖర్మరా బాబూ అనుకొని ఇంటివేపు నడక మొదలెట్టాను అర ఫర్లాంగుదూరం వచ్చానో లేదో దబ దబా బాదేయటం మొదలెట్టింది. వర్షం! ఎక్కడన్నా కాసేపు తలదాచుకొందామంటే ఒక పక్క పార్కు, రెండోపక్క ఖాళీ స్థలం. పార్కు దాటేసరికి పూర్తిగా తడిసిపోయాను.

మా ఆవిడ నోటివాక్కు!

నాలుగైదు రోజుల తర్వాతకాబోలు, ఉదయమే బ్రష్ నోట్లో పెట్టుకొని బాత్‌రూమ్‌కి వెళ్ళబోతూండగా, మా ఆవిడ బండెడు మినప్పప్పు రోట్లోపోసి చెమటలు కక్కుతూ రుబ్బటం కనిపించింది. నకు ఆశ్చర్యమేసింది. మేం ఇంట్లో ఉన్నది ఇద్దరం. అంత మినప్పప్పు ఎందుకో అర్థం కాలేదు. "ఏమిటీ కథ? కాఫీ హోటలు పెడుతున్నావా ఏం?" అన్నాను పొద్దున్నే మంచిజోకు జోకాను కదా అని గర్వపడుతూ.

"మా తమ్ముళ్ళనూ, చెల్లెళ్ళనూ చూసి చాలకాలమైపోయిందండీ. రాత్రంతా కలలోకివస్తూనే ఉన్నారు." అన్నది. పైట కొంగుతో కన్నీళ్లు తుడుచుకొంటూ

దానికీ, మినప్పప్పుకీ ఉన్న సంబంధమేమిటో నా మట్టిబుర్రకి తట్టలేదు. దాన్ని గురించి ఆలోచించటంకూడ అనవసరమే. తాగుబోతు నడకలో ఎంత కో-ఆర్డినేషన్ వుంటుందో మా ఆవిడ మాటల్లో కూడా అంతే ఉంటుంది. స్నానం అదీ ముగించుకొని అరగంట తర్వాత బాత్‌రూమ్ లోంచి బయటికొచ్చి చూద్దును గదా, ముగ్గురు మరదళ్లు, ఇద్దరు బావమరుదులతో వంటిళ్ళంతా ఉడిపీ హోటల్లా వుంది. అప్పుడే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కి దిగారట అయిదుగురూ!

కొంపదీసి మా ఆవిడకి టెలిపతీ లాంటిదేం లేదుగదా!

ఆ రోజు మన ఇందిరా గాంధిగారు తన ఇరవై సూత్రాల పథకం గురించి స్వయంగా రేడియోలో మాట్లాడబోతోందని పేపరులో చదివి అదేమిటో విందామని రేడియో పెట్టాను. అదేం ఖర్మమో గాని ముట్టుకోక ముట్టుకోక ఆ వేళ నేను రేడియో ముట్టుకుంటే, గుర్- గర్-




బర్ – మనే చౌ చౌ శబ్దాలే తప్ప ఇందిరా గాంధి మాటలు వినిపించలేదు. కొత్త రేడియో చెడగొట్టడానికి మా ఇంట్లో పిల్లలుకూడ లేరు. ఏమొచ్చిందబ్బా దీనికి? ఒకవేళ....

"జానకీ" అంటూ కేక వేశాను టాప్ లేచిపోయేటట్టు.

"పిల్చావా ?" అంటూ వంటింట్లోంచి తాపీగా వచ్చింది అట్లకాడ చేత బట్టుకొని.

"రేడియో చెడగొట్టిన దానివి నాతో చెపితే బాగుచేయించే వాణ్ణిగా! ఇప్పుడు ఇందిరా గాంధిగారి ఇరవై సూత్రాల పథకం విందామంటే దీని నోట్లోంచిమాటే ఊడి పడ్డంలేదు అన్నాను కోపంగా.

"బాగుంది. నేనేం చిన్నపిల్లనా చెడ గొట్టటానికి" అంటూ అట్లకాడతో ఠపీ మని ఓ మొట్టికాయ వేసింది. (నా నెత్తి మీద కాదు. రేడియో నెత్తిమీద) అంతే! స్పష్టంగా, ధారాళంగా మాట్లాడటం మొద లెట్టింది రేడియో!

అప్పట్నుంచి మా ఆవిడ మాట్లాడే అర్థంలేని మాటల్లోనూ, చేసే అర్థంలేని చేతల్లోనూ ఏదో అర్థమున్నట్లే అనిపించ సాగింది. తర్వాత ఏదో పత్రికలో ఒక వ్యాసం చదువుతూంటే intuition అనే మాట ఒకటి కంటబడింది. దానికి సరి అయిన తెలుగుమాట ఎంత వెతికినా నా కెక్కడా కనిపించలేదు. కాని డిక్షనరిలో ఇచ్చిన వివరణను బట్టి దాని అర్థం 'అంతర్వాణి' అని చెప్పుకోవచ్చు. ఆడ వాళ్ళలో ఇది ఎక్కువట. వాళ్ళలో ఉన్న ఈ శక్తి వలన భవిష్యత్తును అమోఘంగా ఊహించగలరట! సామాన్యులకు అర్థం కాని లోపాలను, జబ్బులను వీరు చెప్ప గలరట! 'ట' ఎందుకు – మా ఆవిడే కళ్ళెదుట కనపడుతూంటే! (అంతరాత్మ ప్రబోధమన్నా ఇదేనా ?) ఆ తర్వాత జరిగిన మరికొన్ని సంఘటనలు, మా ఆవి డలో ఈ శక్తి ఉన్నదనే నా అభిప్రా యాన్ని మరి బలపర్చాయి.

ఉదాహరణకు :

మా ఇంట్లో మా తాతగారో, ముత్తాత గారో కొన్న అలారం గడియారం ఒకటి

ఉంది. అది, ఒకరోజు గంట ఫాస్టు, మరొరోజు గంట స్లో ఆడుతూండేది. అందువల్ల దాన్ని పాతసామాన్లలో పడేసాను ఆ నెల ఒకటో తారీకునుంచి నాకు నైట్‌డ్యూటీ పడింది. ప్రతి రాత్రీ రెండుగంటలకు మూడో షిఫ్టుకి వెళ్ళాలి నేను. అందుకని మూలనపడేసిన ఆపాత గడియారాన్ని రిపేరు చేయిదామని బయటకు తీశాను. మా ఆవిడ చూచి "ఎందుకండీ దానికి రిపేరు శుద్ధదండుగ? బల్లమీద బోర్లా పడుకోబెట్టండి. అదే ఆడుతుంది" అన్నది. అదేం చిత్రమోగాని ఆవిడ చెప్పినట్లుచేసేసరికి అన్ని సంవత్సరాలు పనిచేయకండా మూలన పడేసిన గడియారమూ టిక్ - టిక్ - మంటూ ఆడటం మొదలెట్టింది - అదీ సెకండ్లతో సహా కరెక్టుగా. ఆశ్చర్యంగా లేదూ?

మరోసారి ఏంజరిగిందంటే; వేసవి కాలం కావడంవల్ల మేమిద్దరం రాత్రిళ్ళు డాబామీద చాపలు వేసుకొని పడుకొనేవాళ్ళం. అయినా దొడ్లో ఉన్న మెట్లవేపు తలుపుకు ఎన్నడూ తాళం వేసేవాళ్ళం కాదు, ఆరోజు భోజనాలయ్యాక పక్కలు డాబామీద పరిచి క్రిందికి దిగివచ్చి మా ఆవిడి ఆ తలుపుకు జాగ్రత్తగా తాళం వెయ్యటం చూసి "ఏవిటి సంగతీ? ఇదివరకు ఆ తలుపుకు తాళం వెయ్యమని ఎన్నిసార్లు మొత్తుకున్నా వినని దానివి ఇవ్వాళ అంత జాగ్రత్తగా తాళంవేస్తున్నావేం?" అని అడిగాను.

"ఎప్పుడూ మనరోజులేనా ఏమిటీ? అని ఎదురు ప్రశ్న వేసింది మా ఆవిడ.

"కొంపదీసి దొంగలు పడతారని కలగాని వచ్చిందా?"

"నాకు అలాంటి పాడుకలలు ఎన్నడు రావులెండి. వెయ్యాలనిపించింది వేసాను. అంతే" అన్నది.

మర్నాడు నిద్ర లేచేసరికి మా పక్క పోర్షన్లో దొంగలుపడి శుభ్రంగాఊడ్చుకు పోయారని తెలిసింది. మా ఆవిడ తాళం వెయ్యకుండా ఉంటే మా ఇల్లు బోడిగుండయి పోయేదే! అంతర్వాణి మహిమ కాకపోతే ఇదేమిటి చెప్పండి?

అప్పట్నుంచీ మా ఆవిడిలో వినిపించే అంతర్వాణి మీద నాకు విపరీతమైన నమ్మకం ఏర్పడింది. ఆవిడ ఏమి చెప్పినా-ఆ క్షణంలో అదెంత చాదస్తంగా కనిపించినప్పటికీ, తూ. చా. తప్పకుండా పాటించే వాణ్ణి.

ఆ సంవత్సరం జూలై నెలలో మా ఆవిడ చెల్లెలికి పెళ్ళి కుదిరింది. పెళ్ళికొడుకుది అనంతపురం-స్టేట్ బాంక్‌లో పని చేస్తున్నాడట. ఆ విషయం తెలిసినప్పటినుంచీ మా ఆవిడ సంతోషానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. "పెళ్ళికి ఓ ఇరవై రోజులు సెలవు పెట్టండి" అన్నది.

"ఎందుకూ అన్ని రోజులు?" అన్నాను.

"అనంతపూర్ నుంచి పెళ్ళయ్యాక బెంగుళూరు పోదాం,చాల దగ్గరట అలాగే మైసూరు, మద్రాసు అన్నీ చూస్తూ సరదాగా తిరిగివద్దాం" అన్నది.

"బాగుంది! నీ చెల్లి పెళ్ళికి చదివింపులకు డబ్బెలాగా అని నేను ఆలోచిస్తూంటే మద్రాసూ, బెంగుళూరట!" అన్నాను.

"మీకెప్పుడూ డబ్బు గొడవే! అదే వస్తుంది డబ్బు. ముందు మీరు సెలవు

పెట్టండి." అని ఆజ్ఞాపించింది మా ఆవిడ.

"ఎక్కణ్ణుంచి వస్తుందేమిటి? నీ తరపునగాని, నా తరపునగాని ఆస్తి ఇచ్చి చచ్చిపోయె ముసలాళ్ళెవరూ లేరే!" అన్నాను.

"అబ్బబ్బ. మీతో ప్రతి దానికీ ఇదే గొడవ. శుభకార్యం తలపెట్టాక డబ్బు సమకూడకుండా ఉంటుందటండీ మీ వెర్రిగాని? మీరే తెస్తారు!" అని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది మా అవిడ.

ఆవిడ ధీమా ఏమిటో నాకు అర్ధం గాలేదు ........కాదు.... అర్థమైంది .... నేను ఆవేళ ఉదయం ఒక లాటరీ టికెట్టు కొన్నాను? .... .... ఎప్పుడూ కొనని వాణ్ణి లాటరీ టికెట్టు కొన్నాను, ఉదయం సిగరెట్ పాకెట్ ఒకటికొని పది రూపాయల నోటు ఇచ్చాను కొట్టు వాడికి. వాడు నాకు తిరిగి ఇవ్వవలసిన డబ్బుకు ఒకరూపాయి తక్కువైంది. "పోనీ ఒక లాటరీ టికెట్ తీసుకోండి సార్" అన్నాడు వాడు. అంతలో ఫాక్టరీ బస్ రావటం కనిపించింది. అది తప్పితే స్వంత డబ్బుతో సిటీ బస్‌లో వెళ్ళాలి. సరేనని, వాడిచ్చిన లాటరీ టికెట్ చేబులో వేసుకొని బస్సెక్కిపోయాను. నాకు ఇప్పటివరకూ ఆ సంగతే గుర్తులేదు. అదేనా మా ఆవిడ ధైర్యానికి కారణం ? అంటే నాకు లాటరీలో బహుమతి వస్తుందా ?— ఆలోచించిన కొద్దీ నాకు నమ్మకం కలుగ సాగింది. అందులోనూ మా ఆవిడ అంతర్వాణిగా తిరుగు లేదు ! టీ తాగి వారపత్రిక తెరిచానన్న మాటేగాని ఉద్వేగం వల్ల నాకు అక్షరాలు కనిపించలేదు. దృష్టి ఎందుకో 'తారాబలం' మీదకు పోయింది. ఆశ్చర్యం ! నా నామ నక్షత్రం కింద "ఈ వారం మీకు అకస్మాత్ ధనలాభం...." అని ఉంది. లాటరీ టిక్కెట్ మీద డ్రా తేదీ చూశాను. సరిగ్గా అదే వారంలో డ్రా ! మా మరదలు పెళ్ళికూడా అదేరోజు ! నాకు మూర్ఛ వచ్చినంత పనైంది. లాటరీలో బహుమానం రావటం ఖాయం ! వెంటనే శెలవుకు దరఖాస్తు పెట్టాను.

అంతా బాగానే ఉందిగాని సెలవు మంజూరు దగ్గరే మానేజరు పేచీపెట్టాడు. నేను అడిగిన తారీకు కన్నా పదిరోజులు ముందుగా అయితేనే సెలవు మంజూరు చెయ్యటానికి వీలవుతుందని అన్నాడు, పోనీ మద్రాసు, బెంగుళూరు, మైసూరు యాత్రలు ముగించుకొనే మరదలు పెళ్ళికి వెళ్ళొచ్చని అలాగే ఇవ్వమన్నాను. వెంటనే మంజూరు చేసి పారేశాడు.

అయిదుగురు స్నేహితుల దగ్గర రెండేసి వందలు చొప్పున వెయ్యి రూపాయలు అప్పుచేసాను. మా మరదలు పెళ్ళి పదిరోజు లుందనగా మా ప్రేమయాత్ర మొదలెట్టాం. మద్రాసు, మైసూరు, బెంగుళూరు—బ్రహ్మాండంగా జరిగింది. పెళ్ళయిన కొత్త రోజులు గుర్తొచ్చాయి. మా మరదలు పెళ్ళి రేపనగా అనంతపూర్ చేరాం. పెళ్ళి కూడ బ్రహ్మాండంగానే జరిగింది, అప్పుచేసిన డబ్బులో ఎనిమిది రూపాయలు మిగిలాయి, తిరుగు ప్రయాణంలో గుంటకల్ స్టేషనులో పేపరు కొన్నాను లాటరి ఫలితాలకోసం. మొదటి బహుమానం కాదుగదా కనీసం ఆఖరు బహుమానం యాభై రూపాయలు కూడ తగల్లేదు నాకు! హూఁ—అంతర్వాణి ! నా బొంద!

(సమాప్తం)

*With best Compliments from :*

Phone : 83-38
Resi. : 75549

# G. VENKATESWARA RAO & COMPANY

KANURU

*

*Branch Office :*

**AUTONAGAR : : VIJAYAWADA - 7**

Phone : 86-417 (Ex.)

*

*Managing Partner :*

G. VENKATESWARA RAO, B. Com.,

High Tensile Bolts, Studs, Nuts and 'U' Clamps for Automobile Vehicles, Heavy Earth Moving Machinery, Tractors and Oil Engines and also Commercial Quality Spares for

USE IN ALL OTHER GENERAL PURPOSES.




ప్రభాత సమయం! తూరుపు తొలిరేఖలు అప్పుడే విచ్చుకోడం ఆరంభించాయి.

'అన్నపూర్ణ అనాధ శరణాలయం' అప్పుడప్పుడే నిద్ర మేల్కొంటూంది.

ఆ సమయంలో అందరి గుండెలు చెదిరేట్టు గణగణ లాడింది గంట. ఆ

ఘంటారావానికి ఎక్కడి వాళ్ళకి అక్కడ నిద్రమత్తు వదిలిపోయింది. పిల్లలంతా నిద్రకళ్ళతోనే లేచి బిలబిల లాడుతూ బయటికి పరిగెత్తారు. కొత్తగావచ్చిన 'అనాధ'కి స్వాగతం యీయడానికి.

శరణాలయం ఆవరణలో చిన్నమండపం – ఆ మంటపం రెండు స్థంభాలకి వ్రేలాడగట్టిన ఓ పెద్ద గంట వుంది. ఆ శరణాలయంలో చేర్చడానికి తమ బిడ్డ అని చెప్పుకోడం ఇష్టంలేనివారు ఆ మండపంలో బిడ్డని వదిలి గంట మోగించి తమపని పూర్తిఅయినట్టు చకచక వెళ్ళిపోతారు. తమ ఉనికి ఎవరూ గుర్తించకముందే. ఆ గంట మోగిందంటే మరో అనాధ వచ్చిందన్న విషయం శరణాలయంలో అందరికి తెలుసు.

ఆ మండపంలో ఓ పసిపాప కేరు కేరున ఏడుస్తూంది. శరణాలయంలో పిల్లలంతా ఆ పసిపాప చుట్టు మూగారు. 'పెద్దక్క సుగుణ' ఏడుస్తున్న పాపని పొత్తిళ్ళతో సహా ఎత్తుకుంది. "అమ్మో! ఈ పాప ఎంత అందంగా వుందో చూడండర్రా!" ఆశ్చర్యానందాలతో అంది. "అబ్బ ఎంత తెల్లగా వుంది!" "అరే, ఎంత ఒత్తు జుత్తో!" "చూడనీ అక్కా" "నాకోసారి యీ యక్కా:" పిల్లలంతా సుగుణ చేతిలో పాపని ఆరాటంగా చూశారు.

"వుండండర్రా పాపం ఏడుస్తూంది. ముందు లోపలికి తీసికెడదాం." సుగుణ పాపని ఎత్తుకుని లోపలికి నడిచింది. పిల్లలంతా వెంట నడిచారు.

ఈ గలభాకి మెలకువ వచ్చిన ఆయాలు వళ్ళువిరుచుకుంటూ లేచి సుగుణ చేతిలో కొత్తపాపని చూసి "మరొకర్తా. ఇలా కనడం మా మొహాన పారేయడం. యింతంత పసివాళ్ళని వదిలిపోవడానికి ప్రాణం ఎట్టా వప్పుతుందో–" ఆయా గొణిగింది. అంత ఉదయాన్నే నిద్రలేపిన గొడవకి విసుక్కుంటూ గుమాస్తా పంచె సవరించుకొంటూ లోపల్నించి వచ్చాడు. సుగుణ "కొత్తపాప పంతులుగారూ–ఎంత బాగుందో చూడండి!" అంది, గుమాస్తా ఆ పిల్లని ఎగాదిగా చూసి "మరీ అభాగ్యురాలన్నమాట. ఊ, దీని నెంబరెంత– పద, ఆఫీసు రూములోకి తీసుకురా రిజిష్టర్‌లో రాసుకుంటాను" అంటూ ఆఫీసు రూముకి వెళ్ళాడు. పిల్లదొరికిన టైము, పుట్టు మచ్చల వివరాలు, మెడలో తిరుపతి వెంకటేశ్వరుడి రాగిబిళ్ల – వివరాలు రాసుకొని ఏడుస్తున్న ఆపిల్లని చిరాగ్గాచూసి "ఊఁ, తీసుకుపో....దాని కింత పాలో ఏవో పట్టండి" అన్నాడు.

"పాపకి పేరేం పెడదాం పంతులుగారూ...." సుగుణ అడిగింది.

గుమాస్తా ఆవలిస్తూ చిరాగ్గా "ఆc, బారసాల మహోత్సవం చేసి నామకరణం చేద్దాంలెండి. ఘనంగా తర్వాత. ఫో....ఫో....తీసుకుపో" అన్నాడు వ్యంగ్యంగా. ఆ తిరస్కారాలు, ఆమాటలు కొత్తవిగావు గనక ఆ పిల్లలు ఏం బాధపడలేదు. సుగుణ ఉత్సాహంగా "తెల్లారగట్ల మనకి దొరికింది 'ఉష' అని పేరు పెడదాం" అంది. పిల్లలంతా 'ఉష-ఉష. బాగుందక్కా' అంటూ చప్పట్లు కొట్టారు.

"అ...అ. సరే, బాగుంది. ముందు దానికింత ఏదో పట్టండి, ఇల్లెగరకొట్టి చంపుతూంది." గుమాస్తా మరోసారి ఆవలించి గదిలోకి వెళ్ళాడు.

సుగుణ పిల్లనెత్తుకొని లోపలికి నడిచింది. పిల్లలంతా లోపలికి పరిగెత్తారు. ఒక అమ్మాయి వంటగదిలోకి వెళ్ళి యిన్ని పాలడిగి తెచ్చింది మరో అమ్మాయి సీసా కడిగి పాలుపోసి యిచ్చింది. సుగుణ పాలు పట్టింది పాప ఏడుపు ఆగింది. ఏడ్చి ఏడ్చి అలిసిపోయి పొట్టనిండగానే కళ్ళుమూసుకుంది. సుగుణ నెమ్మదిగా ఓ పక్కమీద పడుకోబెట్టి "పదండర్రా ...తొందరగా మొహాలవి కడగండి" అంటూ అందరిని తరిమింది. సుగుణ ఉష వంక చూసి నిట్టూర్చి అక్కడనుంచి కదిలింది.

అనాధ శరణాలయంలోకి మరొక 'అనాధ' వచ్చిందంటే తమతో పాటు ఆ నరకంలో మగ్గుతుంది అన్న భావం కాస్త జ్ఞానం వచ్చినవాళ్ళకి కల్గుతుంది. అందుకే సుగుణ ఉషని చూసి అంత చక్కని పాప ఏ గొప్పింటి బిడ్డో - ఎంత పాపం చేసుకొని పుట్టి ఇలా అనాధ అయిందో! ఏ తల్లి పాపఫలమో-అంటూ విచారించింది. ఆ జ్ఞానం లేని పసివాళ్ళు మరొక కొత్త పాప దొరికిందని సంబరపడ్డారు.

* * *

అన్నపూర్ణ అనాధ శరణాలయం నూరు సంవత్సరాల క్రితం రంగాపురం జమీందారు రంగరాజు భార్య జ్ఞాపకార్థం కట్టించినది. అప్పట్లో కేవలం దిక్కుమొక్కులేని పిల్లలకి ఆశ్రయం కల్పించేది మాత్రంగా వుండేది. వందమంది పిల్లలకి తక్కువ లేకుండా ఆశ్రయం ఇవ్వగలదిగా వుండేది. ఆయన తరువాత ఆయన కొడుకు రావ్ బహద్దూర్ మంగరాజు హయాంలో ఆ అనాధ శరణాలయానికి ఇంక ఎక్కువ వసతులు, సదుపాయాలు సమకూర్చారు. ఊరికే తిండి, బట్ట సమకూర్చడంతో సరిపుచ్చకుండా ఉచితంగా మెట్రిక్ వరకు చదువు చెప్పించి పద్దెనిమిదేళ్లు వచ్చేవరకు

వుంచుకొని చదువు పూర్తి అయి వాళ్ళకో దారి ఏర్పడే వరకు అక్కడ వుంచే ఏర్పాట్లు చేశారు. ఆడపిల్లలని పెళ్ళాడడానికి ఎవరన్నా ముందుకు వస్తే శరణాలయం ఆధ్వర్యాన జరిపించి పంపిస్తారు.

కాలక్రమేణా జమీందారీలు పోయాయి. మంగపతిరాజుగారి కొడుకు రంగారావు జమీందారు అయ్యాక జమీందారులకే భరణాలు ఏర్పడ్డాయి. వారితో పాటు వారి అనాధ శరణాలయానికి కూడా కొంత గ్రాంటు ముట్టచెపుతూంది ప్రభుత్వం. తాహతుకు మించిందే అయినా రంగారావు ఆచార ప్రకారం వంశ పారం పర్యంగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం శరణాలయాన్ని సాధ్యమైనంత చక్కగా తిర్చిదిద్దాలని, అభివృద్ధిలోకి తేవాలని కృషిచేస్తున్నారు యజమాన్యాన్ని వహించి.

దేముడు వరం యిచ్చినా పూజారి వరం యివ్వడన్నట్టు జమీందారులు ఎంత ఆదుకొన్నా - ప్రభుత్వం గ్రాంటు ఇస్తున్నా ఆ యిస్తున్నది అనాధల పొట్టకొట్టి మధ్యవాళ్ళు పొట్ట నింపుకొంటారు. వచ్చే డబ్బు సగం మేనేజరు, గుమాస్తా వగైరా సిబ్బంది పంచుకుంటారు. మిగతా డబ్బుతో కొనే సరుకులు సగం వంటవాళ్ళు, ఆయాలు, నౌకర్లు వంతులవారీ పంచుకొంటారు. అంటే ఆదాయంలో ఒకవంతు మాత్రం అనాధ బాలబాలికలకి ఉపయోగిస్తారు. అంతా లాలూచి అయి ఎవరూ ఏమనేందుకు ఆస్కారం వుండనంత పకడ్బందీగా వ్యవహారం నడిపిస్తారు. ఇదంతా పై వాళ్ళకి తెలియకపోయినా ఆ అనాధలకి తెలుసు. తెల్సినా నోరుతెరిచి అదేం అని అడిగే హక్కు ఆ నిర్భాగ్యులకి లేదు.

ఆ శరణాలయంలో నెలల పిల్లలనించి పద్దెనిమిదేళ్ళ వరకు రకరకాల వయసు పిల్లలు పెరుగుతున్నారు. పదేళ్ళ వయసు వచ్చాక ఆడపిల్లల పడక హాలు లేదు. మగపిల్లలకి వేరుగా వుంటాయి, ఒక్కొక్క హాలులో పాతిక కొయ్య మంచాలు. అలాంటివి ఆడపిల్లలకి రెండు మగపిల్లలకి రెండు వున్నాయి. వంటగది_భోజనశాల_ ప్రార్ధనా మందిరం_ఆఫీసు రూము_స్నానాల గదులు పెద్దఎత్తునేవుంది. ఆ అనాధ శర ణాలయంలో యిద్దరు వంటవాళ్లు, యిద్దరు ఆయాలు-నల్గురు నౌకర్లు, తోటమాలి, ఒక గుమాస్తా వున్నారు. వుండడానికి అంతమంది సిబ్బందివున్నా తినడానికి తప్ప పిల్లల ఆలనా పాలనా చూసేవారెవరూలేరు. పిల్లల గదులన్నీ దుమ్ముకొట్టుకునే వుంటాయి. బాత్ రూములన్నీ కంపుకొడ్తూనే వుంటాయి. భోజనశాల అంతా తడితడిగా జిడ్డుతోనే